# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 20 నవంబరు, 2024 | పేజీలు : 06


## క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్, మండల నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం షాపులు నిర్వహించాలి

వ్యవసాయసహాయ సంచాలకుడు శ్రీపాల్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం షాపులు నిర్వహించాలని వ్యవసా య సహాయ సంచాలకుడు శ్రీపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మహాదేవపూర్ పలిమెల మండలాల ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు లప్డేట్ చేయాలని అలాగే లైసెన్స్ రెన్యూవల్‌చేయించుకోవాలని అన్నారు. ఎరువులను ఇతర రాష్ట్రాలకు విక్రయించరాదని ఎవరైనా అక్రమంగా ఇతర రాష్ట్రాలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బద్యతలు తీసుకున్నమండల వ్యవసాయ అధికారిని శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధర్మేందర్, డీలర్ల అధ్యక్షుడు అశోక్, డీలర్లు జగదీశ్వర్, వెకట్‌రెడ్డి, సంప త్, తదితరులు పాల్గొన్నరు.



## వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సిఎం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జనగామకు విచ్చేసిన చీఫ్ సెక్రటరీ శాంత కుమారి

ధాన్యం కొనుగోలు, సమగ్ర సర్వేపై రివ్యూ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రభుత్వ చీఫ్ సెక్రటరి శాంత కుమారి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌కి రావడంతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్‌లు రోహిత్ సింగ్, పింకేష్‌కుమార్, జెడ్‌పి సిఇఒ మాధురి శాలు పూలబొకేతో సీఎస్‌కు స్వాగతం పలికారు. అనంతరం సీఎస్ కలెక్టర్ చాంబర్‌లో ధాన్యం కొనుగోలు, సమగ్ర సర్వే గురించి వివరాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో సాఫీగా కొనసాగుతుందని, చెల్లింపులు కూడా ఎప్పటికపుడు అయ్యేలా ఓపీఎంఎస్‌లో వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు దొడ్డ రకం ధాన్యంకు రూ.78కోట్లు, సన్నరకం దాన్యానికి రూ.1కోటి వరకు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే సమగ్ర సర్వే గురించి కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 93.5 శాతం సర్వే పూర్తయిందన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియ కూడా ప్రారంభం అయిందని, ఎప్పటికపుడు అధికారులు పర్యవేక్షణ చేస్తూ సర్వేకు సంబంధించిన పూర్తి ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూస్తున్నారని కలెక్టర్ సీఎస్‌కు వివరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సమగ్ర సర్వే పురోగతిపైన చీఫ్ సెక్రటరీ శాంత కుమారి సంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు చాలా చురుకుగా పనిచేస్తున్నారన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చీఫ్ సెక్రటరీకి జ్ఞాపికను అందజేయడం జరిగింది.

## సర్వే నమోదుకు హెల్ప్ లైన్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమో దు చేయించుకునేందుకు హెల్ప్ లైన్ నంబర్ 8978180036 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ క్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు.

**సర్వే వివరాలు:** 23వ బ్లాకు పరిధిలో మొత్తం 208 ఇండ్లు ఉండగా, ఇప్పటి వరకు 180ఇండ్ల సర్వే పూర్తయిందని ఎన్యూమరేటర్ వివరించారు. రానున్న రెండు రోజుల్లో మిగిలిన ఇండ్ల సర్వే పూర్తి చేయాలి అని కలెక్టర్ సూచించారు. సర్వే నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ ఎన్యూమరేటర్ కార్తీక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/గణపురం:** ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు రెండు రోజుల్లో సమకూర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మంగళవారం గణపురం మండలంలోని గాంధీ నగర్, మైలారం, కర్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. పాడి క్లీనర్లు, టార్పాలిన్లు ఏర్పాటులో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని మార్కెటింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ప్యాడి క్లీనర్ నేను చూడలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజుల్లో ఏర్పాటు చేయకపోతే మార్కెటింగ్ ఎండికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయని అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు రాసులు ఉన్నాయని ఎన్ని రోజుల క్రితం ధాన్యం. కొనుగోలు తెచ్చారు. నిల్వాలు ఎందుకు ఉన్నాయని రైతులు గోనె యాదయ్య, ఉల్లోజి మొగిలిని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం తెచ్చామని తేమ శాతం 17 రాకపోవడం వల్ల నిల్వాలు ఉన్నాయని రైతులు తెలిపారు. గోనె సంచులు కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ట్రక్ షీట్ పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరణ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో 20 టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని చెప్తే కేవలం 9 మాత్రమే అందుబాటులో ఉంచారని అకాల వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అందుబాటులో లేకపోవడంతో ఫోన్ మాట్లాడి ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం రాసులను పరిశీలించి తేమ శాతాన్ని పరిశీలించారు. ఎఫ్ఏక్యూ వచ్చిన ధాన్యం కొనుగోళ్ళు లో జాప్యం చేయొద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం నిలువ లేకుండా తక్షణమే ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఓపిఎమ్మెస్ చేయడం వల్ల నిధులు సకాలంలో జమ అయ్యేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడి విడిగా ఉండాలని గుర్తించచడానికి వీలుగా గన్ని సంచులపై సన్నరకానికి ఎరుపు, దొడ్డు రకానికి ఆకు పచ్చ రంగు గుర్తులు వేయాలని తెలిపారు. ధాన్యం రవాణా చేయు సందర్భంగా ముందస్తు సమాచారం. మిల్లురులకు ఇవ్వాలని సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం 500 బోనస్ ఇస్తున్నదని తెలిపారు. నాణ్యత పై రైతులకు అవగాహన ఉండాలని, నాణ్యతతో వచ్చిన ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కమలాపురం కొనుగోలు కేంద్రంలో ప్రైవేటు వ్యక్తులు ధాన్యం రాసులు పోయడం గమనించి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలకు వచ్చిన ధాన్యం మాత్రమే ఉంచాలని, ప్రైవేటు వ్యక్తులకు. విక్రయించే ధా న్యం ఉండొద్దని, ఇబ్బందులు వస్థాయని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ మంగిలాల్, గణపురం తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, సహకార శాఖ మానిటరింగ్ అధికారి రాజు, సీఈఓలు సురేష్, రవీందర్, కేంద్రం ఇంచార్జి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం మల్లిఖార్జున్, కస్తూర్భా స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ తెలిపారు. మంగళవారం లింగాలఘణపురంలోని జెడ్పీహెచ్ఎస్, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాసా షేక్ ఆదేశాల మేరకు డీఈవో రాము, జీసీడీఏ గౌసియా బేగం ఆధ్వర్యంలో రాణి లక్ష్మి బాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ కార్యక్రమాన్ని విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమి మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యారాణి, కేజీబీవీ పీఈటీ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం)

## 3వ మహాసభల కోసం కూలీ పని

### పార్టీ జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని ఒక రైస్ మిల్లులో సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు సిపిఎం మూడవ మహాసభల కోసం కూలీ పని చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 21, 22 తేదీలలో సిపిఎం పార్టీ తృతీయ మహాసభలు జరగనున్నాయి. దీంతో విరాళాల సేకరణలో భాగంగా రజాక్ రైస్ మిల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు హమాలీ పని చేసి విరాళాలు సేకరిస్తున్నారు. మూడవ మహాసభలను జయప్రదం కోసం విరాళాలు ఇచ్చి మహాసభల జయప్రదానికి కృషి చేయాలని జిల్లా ప్రజలకు బందు సాయిలు విజ్ఞప్తి చేశారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు పెన్షన్లు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి పి శంకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్ నియోజకవర్గ స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు రూ.6వేలకు పెన్షన్ పెంచాలని, వృద్దులు, వితంతువులకు ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు ఆసరాదారులకు రూ.4వేలకు పెన్షన్ పెంచాలని, వికలాంగుల తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. హైధరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కునుసోత్ రెడ్యా నాయక్, అంజయ్య, శ్రీనివాస్, శోభ, వెంకటేష్, డి వెంకన్న, ఇబ్రహీం, చిట్యాల సంధ్య, బొంకూరు ఉప్పలయ్య, సోమన్న, లక్ష్మణ్, స్వర్ణ, రాంబాబు, బీష్మచారి, పాల్గొన్నారు.

## సిపిఎం రెండో మహాసభలు విజయవంతం చేయండి

### సిపిఎం జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి, గాదే ప్రభాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** డిసెంబర్ జరగబోయే సిపిఎం 14, 15 జిల్లా మాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి, గాదే ప్రభాకర్ రెడ్డి కోరారు. హసన్ పర్తి మండల పరిధిలోని మంగళవారం ఎస్.పి.ఆర్ ఫంక్షన్‌లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సిపిఎం మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య నాయకులు సిపిఎం జిల్లా నాయకులు వాసుదేవ రెడ్డి, గాదే ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్క టి నెరవేర్చలేదని, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇళ్లు నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని, ఇప్పటివరకు ఏ ఒక్క పని కూడా చేయలేదని అన్నారు.ప్రభుత్వ ఆస్తులన్నిటినీ ప్రైవేటుగా చేస్తున్నారని,శ్రీరాముడు పేరు చెప్పి మతోమాదాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోనికి రాకముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదనిఅన్నారు.వితంతువులకు నాలుగేళ్ల పెన్షన్ ఇస్తామని,గృహ మహిళలకు 2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. గ్రామాల్లో ఉన్న కూలీకి 12 వేల రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదు అని అన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు కొంత మంది రైతులకి రద్దు చేయకుండానే మిగతా రైతులకు కూడా మాఫీచేయాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు పాల్గొని డిసెంబర్ జరగబోయే 14, 15 జిల్లా మాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు ఎక్కడ భూపోరాటం చేస్తున్నారో అక్కడే సర్వే చేసి అరులైన వారికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సుచందర్, గబ్బర్, సతీష్ జూకంటి పద్మ వేలు, సుమన్ వేలు,రజిత, పిండాల రవి, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి

### ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/గణపురం:** తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కుర్రి స్వామినాదన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 5 ఐదు డిమాండ్లను వారి ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలని. ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలని అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల కమిటీ సభ్యులు ఇంజపెల్లి విక్రం వడ్డేపల్లి శ్రీనివాస్,కుమారస్వామిలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరైన ప్రజా సేవకుడు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** కాటారం మండల కేంద్రానికి చెందిన బొమ్మన శ్రీనివాస్ రెడ్డికూతురి నిశ్చితార్థం కార్యక్రమానికి సోమవారం మహాదేవపూర్ మండల ప్రజాసేవకుడు గుడాల శ్రీనివాస్ హజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సీనియర్ నాయకుడు వెన్నపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కుట్ర కోణంపై ఫిర్యాదు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మాజీ ఎంఎల్ఏ పుట్ట మధు పై గతంలో హత్యా యత్నానికి కుట్ర జరిగిందని కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల నారాయణ రెడ్డి సోషల్ మీడియా ద్వారా విడుదల చేసిన వీడియో పై స్పందించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస్ రావు మంగళవారం స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబు మాజీ ఎంఎల్ఏ పుట్ట హధును మట్టుబెట్టాలని గతంలో ప్రోత్సహించినట్లు చల్ల నారాయణరెడ్డి చేసిన వీడియో ద్వారా వెల్లడించడంతో కుట్ర కోణం బయటపడిందని మా నాయకునికి ప్రాణ హాని ఉందని పుట్టమధు హత్యాయత్నానికి జరిగిన కుట్రపై వెంటనే విచారణజరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.ఆయనకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,బిఆర్ఎస్ మండల యుశజన అధ్యక్షుడు లీం ఖాన్,నాయకులు ఆన్కారి ప్రకాష్,పెండ్యాల మనోహర్,తడకల రమేష్,కడార్ల శంకర్,మహిళా నాయకురాలు కేదారి గీతా బాయి,ఓడేటి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం కార్తీక మాసం

## హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్‌పి పోతరాజు సాయి చైతన్య ఐపిఎస్ కోటగుళ్లలో ప్రత్యేక పూజలు





**ప్రజాపక్షం/గణపురం:** కార్తీక మాసం ఎంతో పవిత్రమైందని ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆయన గణప సముద్రం సరస్సు కట్ట పై కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లలోని గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రలు సమర్పించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాయి చైతన్యను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు గోవర్ధన వేణు గోపాలాచార్యులు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



**ప్రజాపక్షం/గణపురం:** అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మంగళవారం తెలిపారు. గణపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ వివరాలను వెల్లడించారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో సింగరేణి 1000 క్వార్టర్స్ సమీపంలో పున్నం అజయ్ కుమార్ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రంలోని మల్కానగిరి ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి తెచ్చిఅవసరమున్న వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముతున్నాడనే పక్క సమాచారంతో తమ సిబ్బందితో వెళ్లి 1000 క్వార్టర్స్ ఎదురుగా ఉన్న బస్సు షెల్టర్ వద్ద పున్నం అజయ్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. తనిఖీ చేయగా అతని వద్ద 230 గ్రాముల ఎండు గంజాయి దొరకగా వెంటనే పంచుల సమక్షంలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.సమావేశంలో గణపురం రెండవ ఎస్ఐ పోరికలాల్‌పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుంది

**ప్రజాపక్షం/దామెర:** వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండలోని ఆయన నివాసంలో ఆత్మకూరు, దామెర మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెసజ్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, బొల్లెబోయిన రవి యాదవ్, సావురే రాజేశ్వర్‌రావు, కాంతాల కేశవరెడ్డి, దుంపలపల్లి బుచ్చిరెడ్డి, గందు రాము, ముదిగొండ కృష్ణమూర్తి, ఎండీ జాకీర్‌అలీ, పోలం కృపాకర్‌రెడ్డి, దాడి మల్లయ్య, గరిగె కృష్ణమూర్తి, పున్నం సంపత్, బొల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మహిళా అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి

**ప్రజపక్షం/వెంకటాపూర్ :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్‌కు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి

**ప్రజా పక్షం/హసన్ పర్తి:** వరంగల్ మున్సిపల్ నగర పాలక పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ భూములను,ఆస్తులను కాపాడాలని ఎన్నోసార్లు అధికారులకు విజ్ఞప్తులుచేశామని, అదే సమయంలో ప్రజాపాలన లోభాగంగాముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదని, కలెక్టర్ ,ఆర్ డి ఓ,ఎమ్మార్వో, దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని,ఈ ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఉద్దేశం కూడా వారికి లేదని తెలంగాణ రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. ఆర్‌డిఓ ఎమ్మార్వో 15 రోజుల్లో విషయాన్నీ తేలుస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చి వెళ్లిపోయారని, వెళ్లిపోయిన కొంత కాలానికి ఎల్లాపూర్ లో గల చేపల కేంద్రానికి సంబంధించిన రెండు భవనాలు అనగా (చేపల కేంద్రానికి సంబంధించిన వి)కలిగిన భవనాన్ని కొంతమంది వ్యక్తులు జెసిబిలతో కూలగొట్టారనిఎమ్మార్వో కు ఫిర్యాదు చేయగా వచ్చి చూసి వెళ్ళారుతప్ప ఆ వాహనాలను సీజుచేయకుండామళ్లీ ఇటువైపు వస్తేకేసులు పెడదామన్నారే తప్ప ఎలాంటి చర్యలు లేవని,వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్‌కు విషయాన్ని తెలియజేయడంతో వెంటనే ఆపాలని ఆదేశించారని, అయినా కబ్జాదారులు ఆగకుండాచేపల కేంద్రానికి సంబంధించిన పెద్ద గోదామును కూల్చివేశారు . ఇప్పటికైనా ఎల్లాపూర్ లో గల సర్వే నెంబర్ 246. లో గల భూమి లో గ్రామపంచాయతీ చేపల చెరువు అని రాసి ఉండగా ఇట్టి స్థలంలో 1973లో కేంద్రమంత్రిసుబ్రహ్మణ్యం స్వామిఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించి చాపల కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపరు. సర్వేనెంబర్ 246, సర్వేనెంబర్316గల భూ ములను వారి తాత ముత్తాతలు ఎల్లాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు దానం చేసినటువంటి భూములను వారి వారసులు తిరిగి స్వాధీనం చేసుకొని ఆ భూములను ఎ లా ప్రైవేట్ వ్యక్తులకుఅమ్ముకుంటారని అన్నారు. ప్రైవే టు వ్యక్తుల భూములలో ఎక్కడైనా శంకుస్థాపన లుజరిగినవ, కబ్జాదారులను ఎన్నోసార్లు ఆర్డిఓ ,ఎమ్మార్వో పేపర్లు చూపించు మని అడుగగాచూపించకుండా ఉన్నా రు . ఎందువల్ల సర్వే నంబర్316 గలఅంగడి భూమి లో 10 గుంటలలో పశువుల దవాఖాన కట్టినారని, డాక్టర్ పివి రంగారావు విద్యాశాఖ మంత్రి గా ఉన్నప్పుడు ప్రాథమిక పాఠశాల గ్రౌండ్ కొరకు 20 గుంటల భూమిని కేటాయించారు ఈ రెండు స్థలాల గురించి అధికారులు ప్రైవేట్ స్థలము కాకపోతే వెంటనే ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేయాలని,పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కడతామని ఎమ్మెల్యే నాగరాజు వచ్చిన సందర్భంలో ప్రకటించారని, అంబేద్కర్ భవనానికి ఐదు గంటల స్థలాన్ని గతంలో ఉన్నటువంటి సర్పంచ్ కేటాయించారని, గ్రామపంచాయతీ అంగడి స్థలం గనుక కేటాయించారని తెలిపారని, ప్రభుత్వం పట్టించుకోకపోతే కార్యాచరణ ప్రకటిస్తాంసిఎంకార్యాలయంముట్టడిస్తాం అన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**ప్రజాపక్షం/దుగ్గొండి:** వరంగల్ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలన విజయోత్సవ మహాసభ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున దుగ్గొండి మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, తొగర్రాయి మాజీ సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డిలు ఉన్నారు. కాగా గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని శాంతియుతంగా సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇద్మానుకుంటే అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచులు మండిపడ్డారు. ఇప్పటికైనా తమ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పత్తి రైతుల ధర్నా ఏర్పాట్లను నివారించిన ఎస్ఐ



**ప్రజాపక్షం/నెక్కొండ:**గత రెండు రోజులుగా పత్తి తీసుకువచ్చి కాంటాలు కాక ఎదురు చూస్తున్నమని, వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని షణ్ముఖ కాటన్ బిల్లు ముందు రైతులు ధర్నా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో విషయం తెలుసుకున్న నెక్కొండ ఎస్సై మహేందర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నా ఏర్పాట్లను నివారించారు. సీసీఐ నుండి వచ్చిన అధికారి అవినాష్ తో, మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్ రావు తో, మిల్లు యజమానులతో, రైతులతో, మాట్లాడి వచ్చిన వాహనాలను మొత్తం కొనుగోలు చేయడానికి యుద్ధ ప్రతిపాది కన ఏర్పాటు చేశారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. లైన్ లో ఉన్న వాహనాల్లో నీ పత్తి మొత్తం కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్, నెక్కొండ సిసిఐ ఇంచార్జ్ అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే విధానాన్ని పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక ఆర్థిక విద్య రాజకీయ కులగలను వివరాల నమోదు చేయడానికి గ్రామాల్లోకి వెళ్లిన అధికారుల పని తీరును మండల డిప్యూటీ తాసిల్దార్ పల్లకొండ రవి, ఏఎస్ఓ హనుమంతులు నాగారంలో పరిశీలించారు. సర్వే అధికార బృందాలకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వం సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబం వివరాలను సేకరించాలని గ్రామంలోని గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీల సహకారాలు అవసరమైతే తీసుకోవాలని వారు సూచించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజలు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నదానం దాతలుగా శీలం నాగరాజు స్వరూప, నిఖిల్, అఖిల్, వజ్రమ్మ, వర్షిత, ఎల్ల గౌడ్ మంజుల, భాను ప్రసాద్, వీరన్న సావిత్రి, మెదక్ చర్ల యాకయ్యలకు ఆలయం అర్చకులు పూజా నిర్వహించి, స్వామివారి అభిషేకం నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీ నారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొంటాం

## కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేటః**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు ఇబ్బంది పడకూడదని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి మల్లప్ప అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మిన్పూరు గ్రామంలో కొత్తపల్లి రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. మెదక్ జిల్లా కాకుండా సిద్దిపేట జిల్లాలో ఉన్న రైస్ మిల్ కు ధాన్యం తరలించడానికి అనుమతులు తీసుకున్నామన్నారు. ధాన్యాన్ని సిద్దిపేట జిల్లాకు తరలించడంతో లారీలో కొరతా గాని, అన్లోడింగ్ ఇబ్బందులు గాని ఉండవన్నారు. ప్రతి సెంటర్ నుండి కచ్చితంగా ప్రతిరోజు ధాన్యం వెళ్ళడానికి ప్రభుత్వం పూర్తి ప్రణాళిక చేసిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఇది ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్, నాగరాజ్. కిరణ్, శ్రీనివాస్, ఏ.ఈ.ఓ జనార్ధన్, రైతులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ ః** రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టడంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,వాటిని అరికట్టడానికి ధాన్యం ఆరగానే రైతులు వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం వేయాలని తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి మల్లన్న గుడి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డీఎస్పీ వెంకట్ రెడ్డి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రోడ్లపై దాన్యం ఆరబెట్టడంతో ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్, ఐకెపి సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పురుషోత్తం రెడ్డి




**ప్రజాపక్షం/గజ్వేల్ః** ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పురుషోత్తం రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సిద్ధిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాల విద్యార్థులకు వివిధ పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి సమస్యలు తెచ్చుకోవద్దని పేర్కొన్నారు. ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం యాక్ట్ 1997 నుండి అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. తోటి విద్యార్థులను మరియు జూనియర్లను ర్యాగింగ్ చేయొద్దని, ర్యాగింగ్ అనేది విష సంసృతి అని చెప్పారు. దాని జోలికి ఎవ్వరూ వెళ్ళవద్దని, అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం మంచి విద్యార్థి లక్షణం కాదని తెలిపారు. సీనియర్లు, జూనియర్లు అనేది లేకుండా స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి విద్య నభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారని అన్నారు. వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యార్థులు తాము చదువుకోవడానికి వస్తున్నామని, తల్లిదండ్రులు చదివించడానికి పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. సరదాలకు వెళ్ళి కష్టాలు కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా చేయడం మానుకొని విద్యాసంస్థల యాజమాన్యాలకు పిర్యాదు చేయాలని కోరారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని, ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలిపి పోలీసు సహాయం పొందవచ్చని సూచించారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగిం గ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలాగే విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడిక ఎప్పటికప్పుడూ గమనించాలని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టలను తేవాలని, ర్యాగింగ్ చంట్ట ప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 ఏండ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

ర్యాగింగ్ చట్టప్రకారం రెండు విధాలుగా అమలు చేయవచ్చని, మొదట కాలేజీ యాజమాన్యం కాలేజీ నుండి సస్పెండ్ మరియు రిమూవ్ చేసే అధికారం ప్రిన్సిపల్ కు ఉంటుందని తెలిపారు. తెలిసీ తెలియని వయస్సులో సిగరెట్, గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని తెలిపారు. మీరు ఎంచుకున్న గోల్ ను దృష్టిలో ఉంచుకొని చదువుతూ ముందుకు వెళ్లాలని, ఎన్ని కష్టాలు, అవాంతరాలు ఎదురైనా ఇష్టపడి చదువుతూ ఏర్పరుచుకున్న గోల్ సాధించాలని, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మహానుభావులైన గొప్ప గొప్ప వ్యక్తుల బయోగ్రఫీ పుస్తకాలు చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ చైర్మన్ డాక్టర్ యాకయ్య, సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు, రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఆర్ అండ్ ఆర్ కాలనీ విద్యార్థిని

**ప్రజాపక్షం/గజ్వేల్ః** గజ్వేల్ ఆరెండర్ కాలనీ విద్యార్థిని జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఉత్తరప్రదేశ్ లో డిసెంబర్ 10 వ తేదీ నుంచి నిర్వహించే ఎస్జిఎఫ్ అండర్14 జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ విద్యార్థిని పవిత్ర ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ తెలిపారు. చేగుంటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ద్వితీయ స్థానం సాధించడంలో ముఖ్య భూమిక పోషించిన పవిత్ర జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీముద్దీన్ తదితరులు అభినందించారు.

# వైభవంగా పరమేశ్వరుడికి రుద్రాభిషేకం

**ప్రజాపక్షం/గజ్వేల్ ః** మజీద్ పల్లి శివాలయంలో మంగళవారం స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల మధ్య శివ పార్వతుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గుడాల మనోహర్ గుప్త, కృష్ణమూర్తి గుప్త ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరగగా, కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణింపు

## మెదక్ ఆర్డీవో రమాదేవి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి ః** పస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా ఎదుగుతున్నారని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలను పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జన్మదినోత్సవం మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని స్త్రీ సహనానికి పట్టుదలకు ప్రతీకన్నారు. మహిళలు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇంకో పక్క కుటుంబ బాధ్యతలు నిర్వహించడం స్త్రీ లకే సాధ్యమని, కుటుంబంలో మహిళలతో బాగుంటేనే కుటుంబం తద్వారా సమాజం బాగుపడుతుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహసినీ రెడ్డి మాట్లాడుతూ, పురుషులతో సమానంగా స్త్రీ లు చదువుకుంటున్నారని తద్వారా రాజకీయాలలో కూడా రాణిస్తున్నారని అన్నారు. స్త్రీలు ప్రతీరంగంలో డాక్టర్స్ గా, టీచర్స్ గా, పైలెట్స్ గా రక్షణ విభాగంలో ఆర్టీసీలో కూడా ఉద్యోగాలు చేయడం గర్వంగా ఉందన్నారు. స్త్రీలు ముందుకు వచ్చిన నాడే సమాజం బాగుపడుతుందన్నారు. మహిళలకు ముఖ్యమంత్రి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారని, మహిళలకు 500 కే సబ్సిడీ సిలిండర్ ఇచ్చారని అందు కు ముఖ్యమంత్రికి తెలంగాణ మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొన్న విద్యార్థినిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు హన్సిభాయ్ మెదక్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు కవిత, గ్రంథాలయ సిబ్బంది కె నరేందర్ రెడ్డి, ఎం.శంకర్, జె. యాదగిరి, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఉక్కు మహిళగా పేరుగాంచిన ధీశాలి ఇందిరా గాంధీ

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు. ః** ప్రపంచ దేశాలలో ఉక్కు మహిళాగా మాత్రమే కాకుండా తన పాలన దక్షతతో పేరు గాంచిన వీరవనిత మాజీప్రదాని భారత రత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కంటెస్టడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కుల్‌లోని ఎస్ఎంఆర్ క్యాంపు కార్యాలయాలలో పేదలకు ఆమె అందించిన సంక్షేమాన్ని స్మరించుకుంటూ ఆమె చిత్రానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధికి దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆ నాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్పూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తుందని స్పష్టం చేశారు.



# జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీ

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి ః**జిల్లా గ్రంథాలయ సంస్థ సంగారెడ్డి ఆద్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు విద్యార్థులకు వ్యాస రచన పోటీ కార్యక్రమాన్ని ఈ గ్రంథాలయ సంస్థ అద్యక్షులు జి. అంజ య్య గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుందర సమక్షంలో వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజు పాఠశాల స్థాయి విద్యార్థులకు ''యువతపై సామాజిక మాద్యమం '' యొక్క ప్రభావం అనే అంశంపై వ్యాస రచన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు వారి వెంట ఉపాద్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ యస్ వంశీ కృష్ణ సహాయ గ్రంథపాలకు ఆర్ శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి , సావిత్రి మంజుల పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధిః** మెదక్ మండలంలోని శివాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల శివాయిపల్లి, గుట్టకింది పల్లి పాఠశాలలను మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లల విద్యాసామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. పిటిఎం ఫ్ఎ1, ఫ్ఎ2, ఏస్ఏ1 రికార్డ్స్ ఎన్ఏఎస్ ఎగ్జామ్స్ పరిశీలించి, తరగతి పరిశీలించారు. మండల విద్యాధికారి నీలకంంఠ మాట్లాడుతూ మధ్యాహ్నా భోజనం పరిశీలించి వంట కార్మికులకు నాణ్యమైన మధ్యాహ్నా భోజనం అందించాలని ఆయన పలు సూచనలు చేశారు. పాఠశాల పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

## డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ చరిత్ర కెక్కగా, కూడు, గుడ్డ, గూడు నినాదంతో ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఎదగడం కోంస ప్రణాళికలు రూపొందించి దేశ స్థితిగతులను మార్చిన స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆమె ఆశయాలు కొనసాగిస్తూ ఇందిరమ్మ పాలన తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తూ కళ్ళల్లో వెలుగులు చూస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, దళితులకు భూ పంపిణీ, వ్యవసాయానికి బోరు బావుల నిర్మాణం, 20 సూత్రాల పథకం, వెట్టి చాకిరి విముక్తి పథకం, బ్యాంకుల జాతీయకరణ తదితర పథకాలు అమలు చేసిన ఇందిరా గాంధీ దేశానికి దిశా దశలను చూపినట్లు కొనియాడారు. అదే బాటలో నడిచిన దివంగత ప్రధాని రాజీవ్ నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తిని చాటి చెప్పినట్లు గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా ఉండి సహకారం అందిస్తుండగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. అనంతరం ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నాయకులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అంజాద్, అస్గర్, వహీద్, కర్ణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శ్రీబగలాముఖీ శక్తి పీఠంలో బగలాముఖీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు,పీతవర్ణ వస్త్రలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహా పూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో పసుపుతో హరిద్రార్చన నిర్వహించడమే కాకుండా అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి,నానా విధపలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన భక్తులకు దశ మహావిద్యలను దర్శించుకుంటే కలిగే మోక్ష పలాలను అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ వివరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను కూడ అందజేశారు. అమ్మవారి ప్రత్యేక పూజలలో శక్తిపీఠం అడ్మినిస్ట్రేటర్ జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,రాజీపేట కిషన్, బొడ్డు నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల పెట్టె

### కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రైతుల సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయనున్నట్లు కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం పాలక వర్గ చైర్మన్ త్యార్ల రమేష్ తెలిపారు. 71వ సహకార సంఘ వారోత్సవాల సంధర్భంగా మంగళవారం సొసైటీ మాజీ మేనేజింగ్ డైరక్టర్లు, జిల్లా కో ఆపరేటివ్ అధికారులు, రిటైర్డ్ సొసైటీ ఉద్యోగులు తదితరులతో సమన్వయ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ అధికారులు,జిల్లా అధికారుల అనుభవ సారమే తమ సొసైటీ అభివృద్ధికి సోపానం అవుతుందన్న ఉద్దేశ్యంతో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇక నుండి సొసైటీ కార్యాలయంలో రైతు ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసి, 15 రోజుల కోసారి, ఇద్దరు డైరక్టర్లు, సొసైటీ అధికారుల సమక్షంలో తెరుస్తామని చెప్పారు. న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సొసైటీ వరిధిలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వెంట, వెంటనే తూకం చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొసైటీ మొదటి మేనేజింగ్ డైరక్టర్చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొసైటి మొదటి మేనేజింగ్ డైరక్టర్ ఫణిరాజ మూర్తి మాట్లాడుతూ, 1982లో సొసైటీ అభివృద్ధికి అనేక కొత్త నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఆర్థిక వినిమయ సేవలతో రాష్ట్రంలో ముల్కనూరు తర్వాత రెండవ ఆదర్శ సొసైటీగా అభివృద్ధి చెందిందన్నారు. ఇతర ఎండీలు గోపాల్ రావు, విశ్వనాథం, ఎల్వీఎస్ శాస్త్ర, మాథ్యూ, ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, వెంకటేశ్వర్లు సొసైటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన సూచనలు చేశారు. డీసీఓ కరుణ, డీసిఏఓ కరుణాకర్ మాట్లాడుతు, కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ బంకు, గోదాంలు, రైస్ మిల్లు, మంచి లాభాలతో నడుస్తున్నాయని చెప్పారు. ఈనంధర్భంగా మాజీ ఎండీలు, రిటైర్డ్ ఉద్యోగులు అధికారులను చైర్మన్ రమేష్ ను సన్మానించారు.

## గొర్రెల పెంపకానికి రుణం మంజూరు

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం నుండి గొర్రెల పెంపకానికి రుణాన్ని మంజూరు చేశారు. నిజాంపేట మండల పరిదిలోని చల్మెడ గ్రామానికి చెందిన బాజ కవితకు 5లక్షల 60 వేలు మంజూరు చేసి మంగళవారం లబ్దిదారులకు చైర్మెన్ బాదె చంద్రం చెక్కును అందజేశారు. ఈసందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రైతుల పక్షాన సహకార సంఘం నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్మెడ గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## నా భూమిలోకి నన్ను రాని వ్వడం లేదు...అధికారులే న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** వారసత్వంగా వచ్చిన భూమిలోకి నన్ను, నాకుటుంబ సభ్యులను అందులోకి రానివ్వడం లేదని, అధికారులే మాకు న్యాయం చేయాలని మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సార శివరామ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన శివ్వంపేటలో విలేఖరులతో మాట్లాడుతూ కొత్తపేట గ్రామ శివారులో తన తండ్రి స్వర్గీయ సార నారాగౌడ్ నుంచి తనకు 4 ఎకరాల 20 గుంటల భూమి వరసత్వంగా వచ్చిందని, కాని తన దాయాదులు (పాలివారు) తన భూమిలోకి మమ్మల్ని రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. మేము మాభూమిలోకి సాగు చేయడానికీ వెళ్లితే వారందరు మూకుమ్మడిగా మాపై దాడికి వస్తున్నారని, గొడవల విషయంలో గ్రామంలో పలు మార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని, అయిన వాళ్ళు ఎవరి మాటలను కూడ ఖాతర్ చే యడం లేదని తెలిపాడు. గ్రామంలో సర్వే నంబర్లు 331, 375, 439, 440, 441, 442, 443, 444, 445 446, సర్వే నంబర్లలల్లో మొత్తం 4 ఎకరాల 20 గుంటల భూమి మాకు ఉండగా, మాపాలివారు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకున్నారని, ఇందులో మాకు వాటా వస్తుందని చెప్పడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాభూములపై నర్సాపూర్ మున్సిఫ్ సివిల్ కోర్టు, జిల్లా న్యాయస్థానం, అదేవిధంగా హైకోర్టును కూడ ఆశ్రయించనని అన్నిట్లో కూడా కోర్టులు నాకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చాయని బాధితుడు గుర్తు చేశాడు. మాభూమిలోకి నేను వెళ్లడానికి పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఆర్డర్ జారీ చేసిన గాని హైకోర్టు ఆదేశాలకు పోలీసులు స్పందించడం లేదని బాధితుడు వాపోయాడు. ఇదేభూమిలో గతంలో తాను జీవన ఉపాధి కోసం లక్షలా దిరూపాయల అప్పు చేసి ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకోగా, బట్టీల వద్దకు కూడా తనను వెళ్లకుండా అడ్డుకుంటున్నారని శివరామ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మాభూమిలో సాగు చేసిన పంటలకు నీటిని అందించే పైప్ లైన్లను దగ్ధం చేయడంతో పాటు పొలానికి, కోళ్ల పారం వెళ్లే బాటను సైతం తవ్వకాలు చేపట్టి ధ్వంసం చేశారని బాధితుడు తెలిపాడు. కైనా పోలీసులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తన కుటుంబానికి న్యాయం చేయాలని శివరామ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## 'చలో లగుచర్ల' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగుచర్ల గరిజనుల భాదితులను వారి సమస్యలపై పోరాటానికి ఈ నెల 20వ తేదిన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం ఆద్వర్యంలో తలపెడుతున్న లగు చర్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమం జిల్లా అద్యక్షులు రవీందర్ నాయక్ పిలుపు నిచ్చారు. సోమవారం హత్నూర మండల విలేకరుల సమావేశంలో రవీందర్ నాయక్ మాట్లాడుతూ లగు చర్ల తోటి బండ, తండా పులిచర్ల తండా గడ్డమీద తండా, ఈదుల కుంట తండా ,మైసమ్మ, గడ్డ తండాల గిరిజనుల రైతులపై అక్రమ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ లబ్ది కోసం లంబాడి రైతులను బలిచేస్తే ఊరుకునేది లేదని రాజ్యాంబద్ధంగా పోరాటం కొనస్తామన్నారు. గిరిజనుల రైతులపై అక్రమంగా పెట్టినా కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లగు చర్ల గిరిజనులకు అండగా జిల్లాలోని మండలంలోని గిరిజనుల అంతా ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపు నిచ్చారు.

## ఓటర్ల జాబితా మార్పులపై జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** సర్పంచ్, వార్డు ఎన్నికల జాబితాలో ఓటరు నమోదు ప్రక్రియ అవకతవకలు జరగాయని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బిట్ల మహేష్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిట్ల మహేష్ మాట్లాడుతూ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటరు సభ్యులను ఒకో వార్డులో కాకుంగడా ఇష్టానుసారంగా ఇతర ,ఇతర వార్డులలో నమోదు చేయడం విడ్డూరమన్నారు. రాజకీయాల లబ్దిల కోసం నాయకులకు నచ్చిన విధంగా ఓటర్లను నమోదు చేశారని ఆరోపణలు వినిపించారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించగా ఓటర్ నమోదు జాబితాలు తప్పుగా నమోదు చేసినట్లు ఉంటే రాబోయే చేర్పుల జాబితాలో మారుస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాక ముందే ఓటరు జాబితాలు రివిజన్ చేసే ప్రభుత్వ అధికారులతో ఓటర్ల వార్డుల విభజన చేయించి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ఆద్వర్యంలో సంగారెడ్డి జయంతి వేడులకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలోని ఇందిరా గాంధీ విగ్రహానికి నిర్మలా జగ్గారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మేన్ అనంతకిషన్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోషకుమార్, మాజీ సిడిసి చైర్మేన్ ప్రభు గౌడ్,అంజనేయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024–25 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 2023–24 కార్యక్రమానికి విద్యాశాఖ ఆద్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను ఆహ్వాన పత్రికను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి బోనస్ పొందాలి




**ప్రజాపక్షం/సిద్ధిపేట ప్రతినిధి :** ప్రైవేటువ్యాపారుల వద్దకు వెళ్లకుండ సన్నరకం వడ్లను మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సేకరించాలని సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్ధిపేట జల్లాలోని దుద్దేడ, గజ్వేల్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలసి పరిశీలించారు. ఆనంతరం సిద్ధిపేట సమీకృత కలెక్టరేట్‌లో అధికారులు,రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వానకాలం పంటలో 4లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 90 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం జిల్లాలో 419 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాక ఇప్పటివరకు 171 కోట్ల 56 లక్షల రూపాయల విలువైన 73947 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఇప్పటి నుండి నెలరోజులు అధిక ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగాఉండి కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులను రైతులకు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు పంపించాలన్నారు. దీంతో రైతులకు త్వరగా పెమెంట్ జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్నరకం వడ్లు అధికంగా పండాయన్నారు. జిల్లాలో 66 కొనుగోలు కేంద్రాల సన్నరకం వడ్లు ధాన్యం కొనుగోలు చేస్తున్నందున ప్రైవేటు వ్యాపారుల వద్దుకు వెళ్లకుండ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి 500 రూపాయల బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అగ్రిమెంట్ ఇచ్చిన మిల్లర్లు.డిపార్టర్లు నుండి రికవరీ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. రైతులకు వాతావరణం పై ఎప్పటికప్పుడు సమాచారం అందించి వర్షం అవకాశం ఉంటే ధాన్యం తడవకుండ జాగ్రత్త పడేలా చూడాలన్నారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లయ్ ప్రవీణ్, డిఆర్‌డిఓ జయదేవ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సిఎంఆర్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన పిట్ల బాబుకు 13500 రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంజూరు కాగా ఆ చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాతి లక్ష్మా గౌడ్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎందరో నిరుపేద కుటుంబాలకు అనారోగ్యాలతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యంలో చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్ చెక్కులు రూపంలో ఎమ్మెల్యే రోహిత్ రావు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, మెట్టు వెంకట్, కొమ్మట దేవరాజ్, మంగలి దేవరాజ్, మద్దికుంట శ్రీనివాస్, దేశెట్టి రాజు, పిట్ల మహేష్, కొమ్మాట చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకిముకి పోటీలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఈనెల 21వ తేదీన మండల స్థాయి చెకి ముఖి పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోహన్ రావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయా మండలాల పరిధిలోని ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులలో పాఠశాల స్థాయి చెకుముకి పోటీలలో ప్రథమ స్థానం సాధించినవారు మండల స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## వీరబద్ర కళ్యాణ ఉత్యవం

**ప్రజాపక్షం/రేగోడ్:** శ్రీగోకరనేశ్వర ఆలయం వద్ద వీరబద్ర కళ్యాణ ఉత్యవం ముస్తాబవుతున్నాయి అన్ని అన్నదాతలు కలటి సంధ్యారాణి అశోక్ మునిగాల వసుంధర శీనివాస్ అన్నారు ప్రతి ఒక్కరూ పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకోవాలని కోరారు

## క్రీడల్లో గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలి

* ఓటమి విజయానికి తొలిమెట్టు
-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్



**ప్రజాపక్షం/సిద్ధిపేట ప్రతినిధి :** క్రీడల్లో గెలుపు,ఓటమిలు క్రీడస్ఫూర్తితో స్వీకరించాలని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేట జయశంకర్ స్టేడియంలో సిఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ టౌర్నమెంట్‌ను నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డితో టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ఓటమి విజయానికి తొలిమెట్టు అన్నారు. విజయాన్ని సాధించిన వారు క్రీడ నైపుణ్యాన్నిపెంపోదించుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఓటమి చెందిన తమ ప్రతిభను చాటి మరోసారి గెలిచేందుకు కృషిచేయాలన్నారు. క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. క్రికెట్ టీంలు క్రీడ స్పూర్తితో వ్యవహరించి టౌర్నమెంట్ విజయవంతానికి కృషిచేయాలన్నారు. ప్రతిరోజు క్రికెట్ పోటీలు జరుగుతాయని ,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. క్రీడా కారులు ప్రోత్సహించేందుకు తెలంగాణ సర్కార్ కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వం పక్షాన అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్యాదరి మధు, గయాసోద్దీన్, సజ్జు, అమానోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు... ధాన్యం కొనుగోలు చేపట్టండి



**ప్రజాపక్షం/గజ్వేల్:** నిబంధనల మేరకు వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, ఆలాగే రైతులకు ఇబ్బంది కాకుండా జనవరి చివరి వరకు కొనుగోలు చేపట్టాలని ఆదేశించినట్లు పౌరసరఫరాల ముఖ్య కార్యదర్శి డిఎస్ చౌహాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మనూ చౌదరితో కలిసి తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 8086 కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి రూ.500 బోనస్ వెంట వెంటనే వర్తింప జేస్తున్నట్లు చెప్పారు. కాగా సిద్ధిపేట జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉండగా, ఇప్పటికే 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

* సిద్ధిపేట కాంగ్రెస్ నేతల దరిపల్లిచంద్రం, అత్తుఇమామ్

**ప్రజాపక్షం/సిద్ధిపేట ప్రతినిధి :** ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తామని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్, రాష్ట్ర యూత్ కార్యదర్శి పూజల గోపికృష్ణ పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మొట్ట మొదటి మహిళ ప్రధాన మంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరగాంధీకి దక్కిందన్నారు. దేశ వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేదలకు పక్క ఇండ్ల స్థలాలు, పక్క ఇండ్లు నిర్మించి భూమి నిరుపేదలకు భూములు పంపిణీ చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. భూమి, ఆకాశం ఉన్నన్ని రోజులు నిరుపేదల గుండెల్లో ఇందిరమ్మ పేరు శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె ఇచ్చిన స్ఫూర్తిని దాటేలా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలసి పనిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, ముద్దం లక్ష్మి , గయాసోద్దీన్, వహిద్‌ఖాన్, ఎల్లం యాదవ్, రాజు తదితరుల పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/టేక్మాల్ :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మెదక్ జిల్లా డిసిఓ కరుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, రైతులకు 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ధాన్యం బస్తాల లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈమె వెంట డిసిఏఓ సిఓ శివకుమార్ ఉన్నారు.

## జాతీయ ఆహార భద్రత తీసుకు-వచ్చిన ఘనత ఇందిరాగాంధీ

**ప్రజాపక్షం/అల్వాల్:** భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ఓల్డ్ అల్వాల్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ ఆమె దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రత తీసుకువచ్చిన ఘనత ఇందిరాగాంధీ కి దక్కిందన్నారు. వెంకటాపురం డివిజన్ ఇందిరానగర్ లోని కాంటెస్ట్ కార్పొరేటర్ టిఎస్ సంజీవ్ కుమార్ చిత్రాల సంతోష్ సాగర్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి వెంకటాపురం డివిజన్ కన్వీనర్ కృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి, సూర్య కిరణ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవ సేవ



**ప్రజాపక్షం/ సిద్ధిపేట ప్రతినిధి :** మానవ సేవయే మాధవ సేవ అని బిఆర్ఎస్‌నేత, ప్రశాంత్‌నగర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ చెందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా కేంకద్రంలోని నాయిబ్రాహ్మణ కాలనీ వాసులకు చెందిరెడ్డి హేమంత్‌రెడ్డితో కలసి మంగళవారం దుప్పట్లు, బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చెందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్జీఓ భవన్, మాజీ అధ్యక్షులు , రిటైర్డు హెడ్‌మాస్టర్ స్వర్గీయ చందిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్లు, బ్లాంకేట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణ కాలనీలోని సమస్యల పరిష్కారానికి ఏళ్ల వేళల సహకారం అందిస్తానన్నారు. కాలనీని పూర్తి దత్తతీ తీసుకొని రానున్న రోజుల్లో స్వంత నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. పేద ప్రజల అభ్యున్నతికి తనవంతూ పూర్తి సహకారం అందిస్తానన్నారు. కాలనీలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు పూర్థి స్థాయిలో కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణీ కాలనీ పెద్దలు శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.